# సందేశం

శ్రీ పన్నాల సుబ్రహ్మణ్యభట్టు

మెడికల్ కాలేజి తెరచిన మొదటి రోజులవి. శాంత డిసెక్షన్ చేయలేక దిగాలుగా కూర్చుంది. విసుగెత్తి కత్తెరని బల్లమీద పడేసింది. ఎవరో వెన కాలనుంచి నవ్వారు. శాంత వెనక్కి తిరిగి చూసింది.

శేఖర్ నవ్వుతూనే అన్నాడు. 'మీరు జూనియరా?'

శాంత బుర్ర వూపింది అవునన్నట్లు.

శేఖర్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు.

"ఇది డిసెక్షనా, బట్టలు కత్తిరించడమా? ఏకంగా నరాలు, ఎముకలు అన్నీ కట్ చేసేశారే" నవ్వుతూనే అన్నాడు.

"మీరూ జూనియరే కదా ఒకప్పుడు" - శాంత కోపంగా అంది. "మీరు సీనియరులా వున్నారు. అయినంతమాత్రాన జూనియర్స్‌ని హేళన చేయనక్కర్లేదు. మీకు చేతనవుతే సహాయం చెయ్యొచ్చు."

శేఖరు పరీక్షిస్తున్నదానిని అలా వదిలేసి "సారీ ఏదో సరదాగా అన్నాను. మీరంత సీరియస్‌గా తీసుకుంటారనుకోలేదు. కోపగించుకొంటే ఇక్కడ మనమేం నేర్చుకోలేం" - శాంత ఏం మాట్లాడలేదు.

శేఖరే అన్నాడు "గ్రహించారనుకొంటాను."

"ఆఁ..."

"రేపు వస్తే డిసెక్షన్ చేసి చూపిస్తాను".

"థాంక్స్!"

"నా పేరు తెల్సుకొంటారా!"

"చెప్పండి."

శేఖర్ విజిటింగ్ కార్డు ఇస్తూ - 'శేఖర్' అన్నాడు.

'మీ పేరు?'

'శాంత'.

♦ ♦ ♦

మొదట్లో శాంతకి ప్రాక్టికల్స్‌కి భయంగా వుండేది. కాని శేఖర్ సహాయంతో 'థీరీ'లో కూడ మంచి మార్కులు వచ్చేవి. వారి గాఢమైన మైత్రి ప్రేమగా పరిణమించింది.

పార్కులో రేడియో తనని గుర్తించమని గోలపెట్టింది. ఇదేమి తమకి పట్టనట్టు సీతాకోకచిలుకలు ఒక చెట్టుమీదనుంచి మరోచెట్టుమీద కెగురుతున్నాయి' గులాబీ పువ్వుమీద భ్రమరం వ్రాలింది. గులాబి ఓటమి అంగీకరించింది. భయంతో భ్రమరం కొద్దిగా పైకెగిరింది. అంతట్లో మళ్ళీ అదే పువ్వుమీద వచ్చి వ్రాలింది. పాప కాల్లో పల్లేరుకాయ గ్రుచ్చుకొంది. పల్లేరుకాయని తీసేసి మళ్ళీ తన ఆటలో లీనమైపోయింది.

శాంత గడ్డిపువ్వుని చిదుపుతూ అంది. "మీ కథ చదివాను. చాలా బావుంది. వాస్తవికతను చిత్రీకరించడమే మీ ధ్యేయమనుకొంటా."

శేఖరేం బదులు చెప్పలేదు.

"కేవలం సమాజంలోని మంచి, చెడులను యథాతథంగా చిత్రీకరించడంతోటే మీ బాధ్యత తీరిపోదు."

శేఖర్ కొంచెం ఆశ్చర్యపోయాడు. ఇన్నాళ్ళు తన రచనల్ని చదివి వుత్సాహపరిచేదే కాని సమీక్షించేది కాదు.

శేఖరు కావాలనే మాట్లాడలేదు.

అయినా శాంతే మాట్లాడింది - "సమాజాన్ని నగ్నరూపంలో ప్రస్తుతపరచి విశదీకరించడంతోటే మీ ధ్యేయం అంతంకాకూడదు. ప్రేమ, జుగుప్స మొదలైన మానవ సహజగుణాలికి సరయైన నిర్వచనం-సంబోధనమయ్యేటట్టు చూడ్డంతోనే మీరు పరిమితి చెందకూడదు. ప్రతి సమస్యని విడమర్చి, సాధించడానికి అనువైన స్థితి ఏర్పరచాలికాని వాటిని మనమే సాధించకూడదు. ప్రజలకు స్వశక్తిమీద ఆధారపడే పరిస్థితి కల్పించడమే ఒక సాహిత్యారాధకుని విధి."

శేఖరుకు చెప్పలేని సంతోషమయింది. తన కర్తవ్యానికి మార్గం ఎటో శాంత చెప్తున్నట్లనిపించింది. కొంచెం సంభాషణని పొడుగిద్దామనుకొన్నాడు.

ఇంతలోనే శాంత అంది - "ఇలా సమీక్షిస్తున్నందుకు ఆశ్చర్యపోతున్నారనుకొంటా. ఏదో చెప్పాలనుకొన్నా - చెప్పానంతే."

శేఖరు ఇదేమీ గమనించలేదు - ఇందాకటి

దానికి సమాధానం చెపుదామనుకొన్నాడు! చెప్పాడు!! ప్రజలలోని భావాలన్నిటిలో కొన్నిటిని, వారు వ్యక్తపరచిన అభిప్రాయాల్ని ఆధారంగా చేసుకొని వాటి వికృత, ఆనందకర పరిణామాల్ని మనం చర్చించగలము కాని ఆదర్శమునకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి వాస్తవికానికి భంగం కల్గించలేం."

"...కాని ప్రేమ, ఈర్ష్య, కరుణ మొదలైన మానవ సహజగుణాలు నశించడం, అభివృద్ధి చెందడం మీదనే కదా మానవుల అభ్యుదయం ఆధారపడి వుంది. మనం ఇప్పుడు పై పదాలకి ఇస్తున్న నీచ విలువలని సరిదిద్దేందుకు అనువైన వాతావరణ మివ్వడం మీ ఉచిత కర్తవ్యం."

పార్కులో నెమ్మదిగా అందరూ వెళ్ళిపోతున్నారు.

శేఖరు కాంత అన్నమాటల్ని గురించే ఆలోచిస్తున్నాడు. కాంత మామూలుగనే అంది. సారీ! శేఖర్! ఏదో ఉబుసుపోక ఉపన్యాస మిచ్చినట్లు మాట్లాడాను."

శేఖరు గడ్డిమీద ఓరగా పడుకొన్నాడు. కాంత కాళ్ళు ముడుచుకొని కూర్చుంది. కాలిమడమ గడ్డిలోకి గ్రుచ్చుతూ -

'లెండి! ఆలస్యమయింది పోదాం!' - ఆఖరికి కాంతే అంది. శేఖరు లేచి నడవడానికి ప్రయత్నం చేసాడు. పడబోయి ఆపుకొన్నాడు.

కాంత ఆతృతగా ప్రశ్నించింది—'ఆదేమండి?'

"కొంచెం కాలు తిమ్మిరెక్కిందంతే" అంటూనే శేఖరు నడవడానికి ప్రయత్నించాడు.

కాంత పడిపోకుండా అతని చెయి పట్టుకొని నడిపిస్తోంది. ఆమె స్పర్శ ఇదివరకతనికి తెల్సినా ఇప్పుడామె బుద్ధిని, వ్యక్తిత్వాన్ని అందిస్తోంది. అందుకే అతనికి స్వర్గతుల్యంగా వుంది. కాంత మాత్రం ఇందాకటిలాగే ఇప్పుడు గంభీరంగా వుంది. ఆమె ఆదర్శం, ధ్యేయం వేరు. ఆమె అతనిని ప్రేమిస్తోంది - అతని తెలివితేటల్ని చూసి, బుద్ధికుశలతల్ని చూసి, వుపకారగుణం చూసి, ఆమె దృష్టిలోని 'సేవ'కి అర్థం వేరు. ఆమె అతనికి సేవ చేయడం కోసం ప్రేయసిగా, భార్యగా వుండాలని కోరుకుంటోంది. తనకు తాను ఆమె అల్పజీవి.

♦ ♦ ♦

'హల్లో, కాంతా! కమ్ ఇన్! ఏంటి ఇంత మధ్యాహ్నం వచ్చావ్' - ఆహ్వానించాడు శేఖర్.



స్టేషన్ కెళ్తున్నా! మా సిస్టర్, విమల మద్రాసు నుంచి వస్తున్నానని 'వైర్' ఇచ్చింది. రిసీవ్ చేసుకోవాలి. మీరు వస్తారేమోనని వచ్చా.

'ఓ! అలాగే! ఇప్పుడే వస్తా!' లోపలికెళ్ళాడు శేఖర్.

♦ ♦ ♦

టాక్సీ రైలు స్టేషన్ దగ్గర ఆగింది. అప్పటికే మద్రాసు నుంచి వచ్చే రైలు ఆగివుంది.

## అత్తగార్ల పోటీ

ఇటలీ దేశంలో నొక గ్రామంలో అత్తగార్లకు ప్రథమ, ద్వితీయ బహుమానాలు నిర్ణయించి యిస్తారు. అంటే కోడండ్రుగాని, అల్లుళ్ళుగాని తమ అత్తగార్ల పేర్లను సూచిస్తూ వారి మంచితనాన్ని యోగ్యతలను తెలియజేయాలి. అల్లుళ్ళు, కోడండ్రు తమ అత్తలతో కలసి కాపురముంటున్నవారై యుండాలి. అల్లుళ్ళు, కోడండ్రు సూచించిన తమ అత్తగార్ల పేర్లను, వారి యోగ్యతలను నియమిత సంఘం పరిశీలించి ఇద్దరిని ఎన్నుకొని ప్రథమ, ద్వితీయ బహుమానములుగా బంగారు, వెండి రోలింగ్ పిన్నులను యిస్తారట.

ఇటువంటి ఎన్నిక, బహుమానాలు మంచి అత్తగార్లను రూపొందించుటయేకాక అత్త కోడండ్ర మధ్య, అత్త అల్లుళ్ల మధ్య సామరస్యం, సద్భావం పెంపొందుతుంది.

"ఇంత లేట్ చేశావేం అక్కా! ఇప్పుడే మీ హాస్టల్ కి ఫోన్ చేశాను. నువ్వు లేవు అన్నారు" అంది విమల.

"సారీ! నామూలానే అయింది ఆలస్యం."

"ఈయన శేఖర్ చెల్లాయి ఇక్కడ మెడిసిన్ ఫైనల్ చదువుతున్నారు...మా సిస్టర్ మొన్నే

ఇంటర్ పాస్ అయింది.” ఇద్దరినీ పరిచయం చేసింది శాంత.

‘నమస్కారమండీ’

‘నమస్తే’ ప్రత్యభివాదన చేసింది విమల.

“రూమ్‌కి పోదామా విమలా ?” అంది శాంత.

♦ ♦ ♦

సాయంకాలమయింది. విమల సినిమాకి వెళ్దాం అంది. ముగ్గురూ బయల్దేరారు. విమల చలాకీగా దారి పొడుగునా కబుర్లు చెబ్తూనే వుంది. శేఖర్ ఆమె చలాకీతనాన్ని అభినందించకుండ వుండలేకపోయాడు. శేఖర్ సినిమాలో ఇద్దరి మధ్య కూర్చున్నాడు. పాశ్చాత్య సినిమాలోని వాస్తవికత గురించి విమల మధ్యమధ్య ధారాళంగా మాట్లాడ్తోంది. శేఖర్ విమల చనువుకి ప్రప్రథమంగా ఆశ్చర్యపోయాడు. శేఖర్ ఆకర్షింపబడడం శాంత గ్రహించకపోలేదు. ఆమె శేఖర్ ప్రేమని, తన ఆశయానికి అవకాశం కల్పించమని - అర్థిస్తోంది. ఆమె కోరికలో శారీరకంగాను భౌతికంగాను వాంఛ నిర్లిప్తమవలేదు.

♦ ♦ ♦

విమల శేఖర్‌తో చూడని ప్రదేశమేమీ లేదు. పార్కులు, ప్రదర్శనశాలలు అన్నీ. విమల శేఖర్‌ని నిష్కల్మషంగా, సహజంగా ప్రేమించింది. కాని శేఖర్ మానసికంగా నిర్బలుడు. విమలకి మనసివ్వడంలో శాంత నిదివరకు ప్రేమించినట్లు మరచాడు. అతనికి ఆదర్శాలు, ఉన్నతాశయాలు వున్నాయి. కథాకారుడుగా అంతరంగికంగా ఆ ఆశయాల ప్రభావం అతనిమీద పడలేదు.

విమల, శేఖర్ వచ్చేటప్పటికి శాంత ఏదో పుస్తకం చదువుతోంది. వాళ్ళు రావడం చూసి టేబిల్ మీద పుస్తకం పడేసి అంది - “ఎక్కడికెళ్ళారు ఇవాళ ?”

‘ఈడెన్ గార్డెన్స్ కేసి’ శేఖర్ జవాబిచ్చాడు.

“విమలా ! ఫస్టు ఇయర్ కదా అని అశ్రద్ధ చేయకు.”

“ఆ ! పరవాలేదు.”

మీకు రేపటితో శలవలయిపోతాయేమో.”

‘‘అవును ! రేపు 29th యే లాస్టు డేటు.”

‘‘మరెప్పుడు ప్రయాణం ?”

“వెళ్ళిపోతావా ! విమలా !” ఆశ్చర్యంగా, బాధగా, సీదాగా అన్నాడు శేఖర్.

“నే వెళ్ళనక్కా.”

మరి స్టడీసు.

“ఇక్కడే చదువుకొంటా.”

“అక్కడ కొంత ! ఇక్కడ కొంత ఏమిటి !”

“నాకిక్కడే చదవాలని వుంది.”

తనకేమీ పట్టనట్లు నవ్వింది శాంత. మళ్ళీ పుస్తకం తెరచి చదవడంలో లీనమైపోయింది.

“నేనివాళ హార్బరు చూడటానికి వెళ్ళాలి నువ్వు రా అక్కా” – విమల అంది కొంతసేపున్నాక.

“నేను హాస్పిటల్‌కి వెళ్ళాలి విమలా.”

“మీరో శేఖర్ !”

“శేఖర్‌కి పరీక్షలేమో, నీవు వెళ్ళకూడదు.”

“పర్వాలేదు. నే వస్తా. రాత్రి ఇంకో గంట ఎక్కువ చదువుతాను” అంటూ శేఖర్ విమలతో బయల్దేరాడు.

శాంత నిశ్శబ్దంగా ఊరుకొంది. శేఖర్ తనచేయి దాటిపోతున్నాడని చింతించటంలేదు. తన మనో భావనని వ్యక్తపరచే అవకాశం ఇక రాదేమోనని మాత్రం చింతిస్తోంది. అతనిలో దైవాంశగుణాల్ని సహజదుర్బలత మరుగుపరుస్తుందేమోనని భయపడింది. తన కర్తవ్యాన్నుండి వేరైపోతున్నాడేమోనని దుఃఖించింది.

చల్లగాలి కోసం తోటలోకి బయల్దేరింది. తోట మాలి వంగి మొక్కలికి గొప్పి త్రవ్వుతున్నాడు. మొక్కలు అతనిని దీవిస్తున్నాయి.

అతను నీళ్ళు పోస్తున్నాడు.

అవి ఆనందంతో ఊగిసలాడ్తున్నాయి.

“తాత అంటే వాటికి ఎంత ప్రేమ” అనుకొంది శాంత. శాంత దృష్టి మరల్చింది. రోడ్డుమీద శేఖర్, విమల టాక్సీ ఎక్కుతున్నారు. ‘హార్బర్ కెళ్ళలేదులావుంది’ అనుకొంది. ‘శేఖర్‌తో ఆమె ప్రేమ ఎలాంటిదో.”

తన పిచ్చి ఆలోచన శాంతకే నవ్వు తెప్పించింది. “ప్రేమ ఎలాంటిదో ఏమిటి.”

ఏదో ఆలోచిస్తూ చాలసేపు కూర్చునిపోయింది. ఇక అక్కడ వుంటే ఆలోచించడం తప్ప ఏమీ జరగదని రూమ్‌కి బయల్దేరింది.

గదిలో దీపం వెలుగుతోంది. విమల, శేఖర్లు వచ్చారనుకొంది. తలుపు ఓరగా వేయడంమూలాన మాటలు గట్టిగా వినపడ్తున్నాయి.

“నువ్వు లేకపోతే నేను బ్రతకలేను.”

“అక్క కూడ నువ్వు లేకపోతే బ్రతకలేదు.”

"కాని శాంతని నేను ప్రేమిస్తున్నానో లేదో నాకే తెలీదు. నువ్వు రాని క్రితం వేరు."

"లేదు శేఖర్! అక్క నిన్ను గాఢంగా ప్రేమిస్తోంది. నాకు ముందఱ తెలిసివుంటే నేను మద్రాసు అప్పుడే వెళ్ళిపోయేదాన్ని."

"అయిందేదో అయిందిలే."

"ఇంకా ఏం జరగలేదు బావా!"

"ఏమిటి" - శేఖర్ ఆశ్చర్యపోయాడు సంబోధన విని.

"మీ వివాహము."

"దీనివల్ల నీకు నాకు శాంతకి ఎవరికీ సౌఖ్యం లేదు."

"అక్క కోసం ఈ మాత్రమేనా చేయనీయి."

"మన వివాహాన్ని శాంత ఆమోదిస్తుంది. ఆమె దేవత."

"వద్దు నే రేపు మద్రాసు వెళ్ళిపోతున్నాను. నన్ను మర్చిపోండి. వీలవుతే క్షమించండి. నాతో ఎలాగు వుండేవారో అలాగే అక్కతో..." విమల రుమాలుతో కళ్ళు వత్తుకొంది.

శాంత విమల విషయంలో మొదటిసారి ఆశ్చర్యపోయింది. ఆమెని ఒక సాధారణ స్త్రీగా చూసినందుకు చాల కించపడింది. ఆమెకిప్పుడు ప్రపంచమంతా హితైకాంక్షులు. కొన్నిగంటల క్రితం వరకు ప్రపంచానికి మరోపేరు మోసం. ఇప్పుడు అది అమృతంగా పరిణితి చెందేటప్పటికి ఆమె ఆనందానికి హద్దుల్లేకపోయాయి.

♦ ♦ ♦

మర్నాడు పత్రికలన్నీ గగ్గోలుగా అరిచాయి శాంత అనే మెడికల్ విద్యార్థిని సముద్రంలోపడి మరణించిందని.

విమల శేఖర్ పోలీసు స్టేషన్‌కి వెళ్ళారు. శాంత వ్రాసిన వుత్తరాన్ని గుర్తుపట్టారు.

శేఖర్ ఉత్తరం చూసాడు.

నా మరణానికి నేనే చింతించనప్పుడు మీరు చింతించడం అనవసరం. మీ అభివృద్ధికి దోహదమిచ్చే ప్రయత్నం నేనెక్కడున్నా చేస్తా.

ప్రేమయొక్క నగ్న స్వరూపమే త్యాగం. నిజమైన ప్రేమలో నవీనత తొణికిసలాడ్తూ వుంటుంది. చంద్రుని మనం నిత్యం చూస్తూవుంటాము. అయినా మనకూ చంద్రునిలో నూత్నత గోచరిస్తూ వుంటుంది. ప్రేమ భగవంతుని స్వరూపం. అసలైన ప్రేమ భగవంతుని ప్రతినిధి. ఆ సంపద ఒకే ఒకడైన పరమేశ్వరుని దైనపుడు, ఆ జీవి అందరిలోను వున్నప్పుడు, ఆ సంపదని అందరికి పంచిపెట్టడం అవసరం. అందుకని మీ రచనల ద్వారా ఈ ప్రేమతత్వాన్ని లోకానికి అంద చేయండి.

మీతోటి ఎప్పుడు మాట్లాడినా అసంపూర్తిగా మాట్లాడేదాన్ని — క్షమించండి.

మీ ఇద్దరికీ చేతులు కల్పే అవకాశం నాకా భగవంతు డివ్వలేదు.

విమల్ని మీ దగ్గిరికి చేర్చుకోండి—"

రెండు కన్నీటి బిందువులు శబ్దం చేసుకొంటూ కాగితంమీదనుంచి రాలాయి శేఖర్ కంట్లోంచి.

విమలా! శాంతయొక్క సందేశం ప్రతి హృదయానికి ప్రసరించేటట్లు చేస్తాను. నా కథలతో మహత్తర 'ప్రేమ' తత్వానికి నాంది పాడిస్తా. మన కళ్యాణం అప్పుడే..."

శేఖర్, విమల బయటికి వచ్చారు.

పోలీస్ స్టేషన్ తలవంచుకొని వెనక్కి వెళ్ళింది.

"ఈ స్టేషన్ నే కాదు ప్రపంచాన్నంతా తలవంచుకునేటట్లు చేస్తాను" — అనుకొన్నాడు శేఖర్.

కేసరిగారి

**శ్రీ ఫలాది పానకం**

గర్భమునందు, నోటియందు మేహజబ్బులవల్ల, యితర కారణములవల్ల పుండగుట, చీము నెత్తురుతో మలము వెలువడుట, నీళ్ల విరేచనములను నివారించును. గ్రహిణిజబ్బులు, అతిసారము, కడుపునొప్పితోకూడిన జిగట విరేచనములను నమ్మకముగా కుదుర్చును.

వెల రు. 1.60

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్

మద్రాసు — 14.